పత్రికాప్రకటన కాకినాడ, 15.12.2018

పెథాయ్ తుఫాను జిల్లాలో తీరం దాటనున్న సూచన దృష్ట్యా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

శనివారం రాత్రి కలెక్టరేట్ ప్రజావాణి హాలులో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మీడియా ప్రతినిధులతోసమావేశం ఏర్పాటు చేసి పెథాయ్ తుపాను తాజా పరిస్థితి, తుఫానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధతలను వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌టిజి, భారత వాతావరణ శాఖ, ఇస్రో సంస్థలు జారీ చేసిన సూచనల ప్రకారం పెథాయ్ తుఫాను తూర్పు గోదావరి జిల్లా తీరంలో కాకినాడకు దిగువ దక్షిణంగా తీరాన్ని తాకే అవకాశం ఉందని తెలుస్తోందన్నారు. ఈ నేపద్యంలో సముద్ర తీరం వెంబడి ఉన్న 12 మండలాలు, వాటిని ఆనుకుని తదుపరి అంచెలో ఉన్న మండలాల్లో హై ఆలర్ట్ ప్రకటించి, ముందస్తు చర్యలతో జిల్లా యంత్రాన్ని సర్వ సన్నద్ధం చేశామని తెలిపారు. రక్షణ సహాయక చర్యల పర్యవేక్షణకు ఇటీవల తిత్లీ తుఫాను పునరుద్దరణ కార్యక్రమాల్లో పాల్గొన్న నలుగురు ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని, సహాయక అధికారులు వారివారి ప్రధాన కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. తీరంలోని 40 తుఫాను షెల్టర్‌లను అవసరమైతే ప్రజలను తరలించేందుకు అన్ని విధాల సిద్ధం చేసామన్నారు. వీటితో పాటు మరిన్ని శిబిరాల ఏర్పాటుకు లోకేషన్లు గుర్తించామన్నారు. తుఫాను సందర్భంగా ఎదురైయ్యే విద్యుత్ అంతరాయాలను ఎప్పటికప్పుడు సరిచేసేందుకు తీరంలోని 26 33/11 కేవి సబ్‌స్టేషన్‌ల వద్ద ఏఈ స్థాయి అధికారిని నియమించి, పునరుద్దరణకు అవసరమైన అన్ని రకాల సామగ్రి సిద్దంగా ఉంచామన్నారు. అలాగే విద్యుత్ అంతరాయాల వల్ల త్రాగునీటి సరఫరాకు విఘాతం లేకుండా తీర మండలాల్లోని 21 సిపిడబ్ల్యూ స్కీముల వద్ద జనరేటర్లు, 5 రోజులకు సరిపడా డీజిల్ నిల్వలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని ఓహెచ్‌ఆర్ టాంకులు పూర్తి స్థాయికి నింపి ఉంచామన్నారు. రిలీఫ్ క్యాంపులు, షెల్టర్లలో మద్యాహ్న బోజన పథకం ఏజెన్సీల వంటమనుషులు, పాత్రలతో అన్ని నిత్యావసర సరుకులు నిల్వలు ఉంచామని, ప్రభావిత మండలాల్లో రేషన్ షాపుల్లో అదనపు నిల్వలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమాచార వ్యవస్థ విఘాతం లేకుండా అన్ని సెల్ టవర్ల వద్ద జనరేటర్లు, డీజిల్ ఏర్పాటుకు ఆదేశించామన్నారు. రహదార్ల పై కూలే చెట్లను ఎప్పటికప్పుడు తొలగించేందుకు 200 పవర్ రంపాలతో 70 టీములు ఏర్పాటు చేసి వాటికి జోన్‌లు కేటాయించామన్నారు. జిల్లాకు 2 ఎన్‌డిఆర్‌ఎఫ్, 2 ఎస్‌డిఆర్‌ఎఫ్ టీములు కేటాయించారని, వీటితో పాటు మరో 2 ఎపిఎస్‌పి బెటాలియన్‌లు రంగంలో సిద్దంగా ఉన్నాయన్నారు. జిల్లా తీరం నుండి సముద్ర వేటకు వెళ్లిన బోట్లు అన్ని శనివారం రాత్రికి సురక్షితంగా తీరానికి చేరుకున్నాయన్నారు. భద్రత కొరకు సముద్రతీరం లోని పాఠశాలలకు సోమ, మంళవారాలలో శెలవులు ప్రకటించామన్నారు. 1996 నాటి తుఫాను అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు సమగ్రంగా చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

(సమాచార శాఖచే జారీ)